# మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని
## కలసిన వడ్డీ రఘురామ్




**తాడేపల్లిగూడెం/అమరావతి,మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘురామ్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జగన్మోహన్‌కి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న సమస్యలు గురించి చర్చించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్మోహన్ రెడ్డి సూచించారని వడ్డీ రఘురాం ఒక ప్రకటనలో తెలియజేశారు


నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,20 డిసెంబర్ 2024 8 పేజీలు


### రైతు బజారులో అధిక ధరలకు
# విక్రయిస్తే ఉపేక్షించం

**- వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సు రద్దు**

**- ప్రతిరోజు ధరల పట్టిక ప్రదర్శించాలి : మంత్రి పార్థసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు పట్టణములో గల రైతు బజారులో అమ్మే కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. రైతు బజారులో ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా అధిక ధరలకు కూరగాయలు విక్రయిస్తున్నట్లు రాష్ట్రమంత్రి కె.పార్థసారథి దృష్టికి కొంతమంది వినియోగదారులు తీసుకురాగా దానిపై మంత్రి స్పందిస్తూ వెంటనే రైతు బజారు అధికారులను ఈవిషయంపై హెచ్చరిస్తూ రైతుబజారులో పేద,సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండాలని,ధరలుభారం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజారులు ఏర్పాటు చేసిందన్నారు. అటువంటి రైతు బజారులో తమకు నచ్చినట్లు అధిక ధరలు వసూలు చేస్తే ఇటు అధికారులకు,కూరగాయల విక్రయదారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రైతుబజారులో అధిక ధరలు వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రతీరోజు నిర్ణయించిన ధరలకు విక్రయదారులు అమ్ముతున్నదీ లేనిదీ సంబంధిత రైతు బజారు ఎస్టేట్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతు బజారులో ప్రతిరోజు ధరల పట్టిక తప్పని సరిగా ప్రదర్శించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు బజారులో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలన్నారు. మంత్రి ఆదేశాలతో వెంటనే రైతు బజారు అధికారులు విక్రయదారులందరికి సంబంధిత ఆదేశాలు జారీ చేశారు.



# ఈవిఎం గోడౌన్ తనిఖీ
## చేసిన జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్‌లో ఉన్న ఈవిఎం గోడౌన్‌ను గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యులు,సియులు, వివిప్యాట్ లను,అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు.

కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఎస్.భరత్‌రావు (బివిస్పి), అచ్యుత్ (టిడిపి),నెరుసు నెలరాజు(బిజెపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి

**– జాతీయ రైతు దినోత్సవం సదస్సులో ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఢిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో :** రైతు కుటుంబంనుంచి వచ్చిన తాను అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం జరిగిన సదస్సుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా పిలిచే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో మెట్ట, మాగాణి, వాణిజ్య వంటి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని, రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.తానుఎంపీగా విజయం సాధించిన అనంతరం పామాయిల్, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో పామాయిల్ టన్ను రూ.12 వేలు ధర పలకగా రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ప్రస్తుతం రైతులకు రూ.20వేలు పైచిలుకు గిట్టుబాటుధర లభిస్తుందనిఎంపీ తెలిపారు. సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట ఉత్పత్తి పరిమితిని ఎత్తి వేయించడం వల్ల పొగాకు రైతులకు రూ.110 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీ స్పష్టంచేశారు. త్వరలోనే పొగాకు బోర్డు చైర్మన్, కార్యదర్శిని కలిసివినతిపత్రం అందజేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్ అందించడంతో పాటు రాయితీపై విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

# విద్యార్థులతో మమేకమైన
# జిల్లా కలెక్టర్ నాగరాణి




**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి మండలం పాందువ్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఎంతమంది చదువు కుంటున్నారు, హై స్కూల్ చదువుకు ఎక్కడికి వెళ్తున్నారు,ఒక కుటుంబంలోని పిల్లలు ఇక్కడే చదువుకుంటున్నారా, వేరు వేరుగా చదువుకుంటున్నారా తదితర సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు బెంచ్‌మీద కూర్చునివారితోపాటు చదివిస్తూ, తప్పులు సరిచేస్తూ విద్యార్థులతో మమేకమవడం అక్కడ ఉన్న వారిని అందరిని సంతోషపరిచింది. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులను పేరులను అడిగి తెలుసుకుని వారితో పాటలు పాడించి సంతోషాన్ని వ్యక్తంచేశారు. చిన్నారులు కూడా బెదురు లేకుండా పాటలు పాడటంలో ఉత్సాహాన్ని చూపించడం జిల్లా కలెక్టర్ ను సంతోషపరిచింది. మెనూ ప్రకారం ఆహారాన్ని తప్పకుండా అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. అంగన్వాడి భవనం సరిగ్గా లేనందున మరొక ప్రదేశంలోకి మార్చాలని తెలిపారు. అనంతరం నిర్మాణం పూర్తయి సచివాలయాన్ని పరిశీలించారు. స్విచ్ బోర్డులు ఏర్పాటు, తదితర చిన్న, చిన్న పెండింగ్ పనులను పూర్తిచేసి వెంటనే ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.

**మార్గంమధ్యలో కాలనీ పరిశీలన –** అనంతరం ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశీలనకు బయలుదేరిన సమయంలో మార్గం మధ్యలో కొందరు మహిళలు జిల్లా

- తరువాయి 2లో..

# గ్రామాలకు నీటి సరఫరాపై ఇంజనీర్లకు శిక్షణ




**ఇరగవరం,మేజర్ న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్యస్‌డిజి )బ్యాచ్ 2.3వ రోజు కార్యక్రమంలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకము (సి పి డబ్ల్యూ యస్ )ప్రాముఖ్యత గ్రామాలకు నీటి సరఫరా మంచినీటి వినియోగం తదితర అంశాలపై ఆర్ డబెల్యూ యస్ సహాయ ఇంజనీర్ శిక్షణ ఇచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ చెప్పారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రోగ్రాం కు సంబంధిత అధికారులు తప్పక హాజరుకావాలని చెప్పారు. గైర్హాజరైన వారికీ మెమో ఇస్తున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కి ఎంతగానో దోహధపడతాయని అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు గైర్హాజరు పై యం పి డి ఓ తీవ్రంగా స్పందించారు. పైఅధికారుల సూచిక మేరకు మెమోలు జారిచేస్తన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇఓ ఆర్ డి. పి వి ఎన్ నర్సింహామూర్తి, మండల స్థాయి అధికారులు,సర్పచ్ లు,పంచాయతీ, సచివాలయం కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాటిల్ షేడ్స్ పనుల పురోగతిలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఏపివోలకి షోకాజ్ నోటీసులు

**– ఉపాధిహామీ పథకం పనులపై కలెక్టరు సమీక్షా**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అల్పాదాయ వర్గాల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం కోసం నిర్దేశించిన ఉపాధిహామీ పని దినాలు నూటికి నూరుశాతం సాధించాల్సి ఉంటుందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డ్వామా క్షేత్ర స్థాయి అధికారులతో పని తీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం కింద డిసెంబర్ నెలాఖరు నాటికి జిల్లాకి కేటాయించిన 44 లక్షల పని దినాలు లక్ష్యం లో ఇప్పటి వరకూ 42 లక్షల 90 వేలు పూర్తి చేశారని, ఈనెలాఖరు నాటికి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అదే సమయంలో సగటు వేతనం రూ.256 లుగా చెల్లిస్తున్నామని, ఈ మొత్తం 300 రూపాయల వరకు చేరేలా పనుల గుర్తింపు ఉండాలన్నారు. రంగంపేట, సీతానగరం ఎపివో లు లక్ష్యాలు సాధించక పోవడం పై వివరణ కోరారు. పనితీరు మెరుగు పరచక పోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. క్యాటిల్ షేడ్స్ పనుల కోసం నిర్దేశించిన 715 షేడ్స్ పనుల లో ఇప్పటి వరకు 73 పూర్తి కాగా, 40 రూఫ్ లెవెల్, 150 బేస్మెంట్ లెవెల్ , 386 ఫౌండేషన్ లోనే ఉండడం పై వివరణ కోరారు.

పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రంగంపేట , కోరుకొండ , నల్లజర్ల ఎపీఓ లకి షో కాజ్ నోటీసు ఇవ్వాలని డ్వామా పిడి ని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ రహదారి పనులు నూరుశాతం జనవరి 12 కల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. 645 సీసీ రోడ్లు నిర్మాణం పనులలో 51 పూర్తీ కాగా, 169 లేయర్ వరకూ వచ్చాయని, వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా గుర్తించిన వెండర్‌లు సమాంతరంగా పనులు చేపట్టడం పై మండల స్థాయి అధికారులు పర్యవేక్షణా చేపట్టాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనుల విషయంలో సరైన పర్యవేక్షణ కొరవరడం పై కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఏ. నాగ మహేశ్వర రావు, ఎపిడి, డివిజన్ పరిధిలో ఇంజనీర్లు, ఎపిఓ లు పాల్గొన్నారు.

## పోషకాహారం లోపం ఉన్న వారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలి

**– డా. ఎన్. వసుందర**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో పోషకాహార లోపం వున్న వాళ్ళను గుర్తించి టీబీ పరీక్షలు చేయించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డా. ఎన్ . వసుంధర వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా అదనపు వైద్యాధికారి డా.ఎన్.వసుంధర, అనపర్తి ఏరియా హాస్పిటల్ , అనపర్తి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ -2 మరియు బిక్కవోలు ప్రైమరీ హెల్త్ సెంటర్,రంగాపురం హెచ్ డబ్ల్యూ సి సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా భాగంగా రికార్డులు, రిపోర్టులను తనిఖీ చేసారు. ఒక లెప్రసి పేషెంట్ ని కలిసి, అతనికి అందుతున్న వైద్య సహాయం పై ఆరా తీశారు. ఫీల్డ్‌లో క్షయ పేషెంట్ ను, ఒక పీడీయాట్రిక్ టీబీ పేషెంట్‌ను, ఒక పి.ఎల్.హెచ్.ఐ.వి టీబీ పేషెంట్లను కలిసి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు గురించి అడిగి, వారు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పోషకాహార లోపం వున్న వాళ్ళను గుర్తించి టీబీ పరీక్షలు చేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. హెచ్ఐవి టెస్టింగ్ కోసం ఆరా తీశారు. టీబీ ముక్త్ పంచాయత్ గురించి అందరికి వివరించి, మరిన్ని పంచాయతీలు టీబీ ముక్త్ పంచాయతీలుగా ఎంపికవ్వడానికి కృషి చేయాలని సూచించారు.

# అమిత్ షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పార్లమెంట్లో రెండు రోజుల క్రితం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డీసీసీ అధ్యక్షులు పాతపాటి హరి కుమార్ రాజు, నర్సాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి నారాయణ స్వామి,కానూరి బుజ్జి,సోడ దాసి శ్రీధర్‌లు మాట్లాడుతూ భారతదేశానికి మహెూన్నతమైన రాజ్యాంగాన్ని రచించన అంబేద్కర్‌ను ఉన్నతస్థానంలో ఉండి అవమాన కరంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పదవి అనుభవిస్తున్న అమిత్ షా ఆపదవికి కళంకం తెచ్చేలా మాట్లాడటమే కాకుండా భారత జాతిని అవమానించినట్లు అందరూ భావిస్తున్నారని, బే షరతుగా జాతికి క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలన్నారు. కొంతసేపు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్,మహమ్మద్ జానీ, కాకర రాజకుమార్, వంశీ కృష్ణరావు, కామన ధనుంజయ్,ఈ జె దాసు, చదలవాడ జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉన్న వనరులు సధ్వినియోగం చేసుకోవాలి



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే నిధులపైనే ఆధారపడకుండా గ్రామంలో ఉన్న అన్ని రకాల వనరులను సధ్వినియోగం చేసుకోవాలని పాలకోడేరు ఎం పి డి ఓ వి రెడ్డీయ్య పేర్కొన్నారు మంగళ బుధవారాల్లో జరిగిన గ్రామ పంచాయితిలు అభివృద్ధి ఆవాసకాతపై సర్పంచులు పంచాయితీ కార్యదర్సులు సచివాలయం సిబ్బందికి అధికారులకు మండల పరిషత్ కార్యాలయం నందు 2 రోజులు శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎం పి డి ఓ వి రెడ్డియ్య మాట్లాడుతు పరిశుభ్రమైన నీరు పారిశుధ్యం శుద్దమైన వనరులు సుస్థిరమైన సమాజలు భూమిపై జీవనం బలమైన వ్యవస్థలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు ఈ కార్యాక్రమం లో సంభందిత శిక్షణ అధికారులు మండలస్థాయి అధికారులు సర్పంచులు పంచాయితీ కార్యదర్సులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులతో మమేకమైన జిల్లా కలెక్టర్ నాగరాణి

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ వాహనాన్ని ఆపి మా కాలనీలో డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దాదాపు 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మా గృహాలను కేటాయించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నామని, ప్రజాప్రతినిధులకు, స్పందనలో తెలియజేసిన ఇంతవరకు పరిష్కారం కాలేదని కలెక్టర్ కు విన్నవించడంతో, జిల్లా కలెక్టర్ కారు దిగి స్వయంగా కాలనీ వాసులతో కలిసి నడిచి వెళ్లి అక్కడ వాస్తవ పరిస్థితిని పరిశీలించడం జరిగింది. డ్రైనేజీ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఎంపీడీవోను ఆదేశించడం జరిగింది. ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన సందర్భంలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజన పదార్థాలను ఆర్డిఓ,డీఈవోలతో కలిసి జిల్లా కలెక్టర్ రుచి చూశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఇఓ ఈ.నారాయణ, తహసిల్దార్ కె.నాగార్జున, ఎంపీడీవో ఎస్.రవీంద్ర, ఎంపీటీసీ సాగిరాజు సుజాత,ఎంఈఓ బి.వినాయకుడు, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పి.వి.సత్యనారాయణ రాజు, వై.రామలక్ష్మి, తదితరులు ఉన్నారు.

### వర్గీకరణకు వ్యతిరేకంగా ఏకసభ్య కమిషన్‌కు వినతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఎస్. సీ వర్గీకరణ రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 కి పూర్తి వ్యతిరేకంగా ఉందని మరియు ఎస్. సీ కమ్యూనిటీ లోని అన్ని ఉపకులాలకు పెద్ద ఎత్తున నష్టం కలిగించడం జరుగుతుందని,అణగారిన కులాలు ఎస్. సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకించడం తిరస్కరించడం జరుగుతుందని దళిత యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, దళిత నాయకుడు నేతల హరిబాబు పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి షెడ్యూల్ ఉప కులాల వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్‌కు నేతల హరిబాబు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉద్యాన పంటలకు భౌగోళిక గుర్తింపు కోసం డా.వై.యస్.ఆర్.విశ్వవిద్యాలయం కృషి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉద్యానపంటలలోని ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపుకి ఉన్న అవకాశాల దృష్ట్యా డా.వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం చొరవ తీసుకొని "ఉద్యాన పంటల ఉత్పత్తులలో భౌగోళిక గుర్తింపు – విధానాలు, ప్రక్రియలు' అంశంపై అంతర్జాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు భౌగోళిక గుర్తింపు అప్లికేషన్ వంటి అంశాలలో నిష్ణాతులైన సుభజిత్ సాహ, హెడ్ లీగల్,ఐ.పీ.ఆర్., రెసెల్యూట్4 ఐపి,గ్రూప్ వారు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డా.గోపాల్, ఉపకులపతి, డా.వై.యస్.ఆర్. హెచ్.యూ. మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన పంటలకు హబ్ గా ప్రసిద్ధి చెందింది.

డా.ఎమ్. మాధవి, పరిశోధన సంచాలకులు మాట్లాడుతూ సాంప్రదాయ పంటలకు చెందిన ఉత్పత్తులు ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలలో పండించడం వలన మంచి నాణ్యత,దిగుబడి సాధించవచ్చు. కావున అలాంటి పంటల ఉత్పత్తులకు భౌగోళి గుర్తింపు సాధించడంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ సహకారం తీసుకొని ఆ పంటలకు సంబంధించిన చరిత్ర అంశాలు వంటివి సంగ్రహించడంలో శాస్త్రవేత్తలు ,ఉద్యాన శాఖవారు సమన్వయ పరచుకోవాలని నిర్దేశించారు. సుభజిత్ సాహ మాట్లాడుతూ భౌగోళిక గుర్తింపు అప్లికేషన్ పద్ధతులు, లోగో తయారి,సాంకేతికత అవసరాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఉద్యాన విద్యాలయం రిజిస్ట్రార్, డా.బి. శ్రీనివాసులు, డీన్ ఆఫ్ హార్టికల్చర్, డా.ఎల్. నారనాయుడు,డీన్ ఆఫ్ పి.జి.స్టడీస్, డా.కె.టి.వి. రమణ, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, డా.ఎస్.సూర్యకుమారి, సి.ఓ.ఈ.డా.బి.ప్రసన్న కుమార్, ఉద్యాన విస్తరణ సంచాలకులు డా.బి.గోవిందరాజులు, డి.ఐ.ఐ.పి.డా.కె.ధనుంజయ, యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.జి.రామానందం, శాస్త్రవేత్తలు,విస్తరణ అధికారులు, అధ్యాపకులు,జిల్లా ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

## నేడు వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలివేత

ఏలూరు,మేజర్ న్యూస్ : ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఏలూరు 1 వ పట్టణం పరిధిలో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్‌లో గల 11 కె.వి కొత్తగూడెం ఫీడరు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపవేయబడునని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏలూరు ఆపరేషన్ కె.యం.అంబేద్కర్ తెలిపారు.ఈ సమయములో 11 కె.వి కొత్తగూడెం ఫీడరు పరిధిలో గల ఏడుకాలువల సెంటర్,కొత్తగూడెం, మోటేపల్లివారి వీధి, మేకవారి వీధి, కబేల ఏరియా,తూర్పు వీధి శివాలయం ఏరియా,సాయిబాబా గుడి ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందన్నారు. కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

### 22న స్వామి వివేకానంద జీవిత సందేశంపై వర్క్ షాప్

**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 పురస్కరించుకుని సనాతన భారతీ ఆధ్వర్యంలో వివేకానంద జీవిత సందేశాన్ని విద్యార్థులకు అందించేందుకు ఒక వర్క్ షాప్ ను ఈ నెల 22వ తేదీ ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెనుమంట్ర మండలం మార్టేరులో గల శ్రీ మావుళ్ళమ్మ కళ్యాణ మండపం నందు నిర్వహిస్తున్నట్లు సనాతన భారతి అధ్యక్షులు చింతకుల గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ నందు అమలాపురానికి చెందిన ఎస్ కే బి ఆర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గన్నవరపు ఆంజనీ శ్రీనివాస్ ట్రైనర్ గా వ్యవహరించెదరని అన్నారు. ఈ వర్క్ షాప్ కు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్ అందజేయబడునని తెలిపారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు యువతకు ఐకాన్ అయిన స్వామి వివేకానంద జీవిత సందేశం పై జరుగు వర్క్ షాప్‌లో పాల్గొనవలసిందిగా వారు కోరారు. వివరాల కొరకు చింతాకుల గోపాలకృష్ణ, సెల్ నెంబర్ 94946 07680 సంప్రదించాలన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలో స్వర్ణాంధ్ర విద్యార్థికి ఉద్యోగం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యార్థి బెన్నీ బాబు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలో ద్వితీయ స్థానం సంపాదించాడు. హైదరాబాద్ కు చెందిన విజ్ఞానజ్యోతి యూనివర్సిటీ నిర్వహించిన ఈ పోటీలో ఈసీఈ చదువుతున్న బెన్నీ బాబు ఏడాదికి ఆరు లక్షల జీతంతో ఉద్యోగానికి నియమితులయ్యారు. ఫోటోగ్రఫీ అధ్యాపకునిగా ఫైనల్ ఇయర్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో చేరతారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా సంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ఈ సి ఈ హెచ్ ఓ డి బివిఎస్ రావు అభినందించారు.

# దాళ్వా సాగు పనులు ప్రారంభం



భీమడోలు,మేజర్‌న్యూస్ : మండలంలో రబీ(దాళ్వా) సాగు పనులు ప్రారంభమయ్యాయి. మండలంలోని పూర్తిస్థాయి విస్తీర్ణంలో పనులు చేపట్టేందుకు రైతులు సిద్ధమయ్యారు. సుమారు 13,100 ఎకరాల విస్తీర్ణంలో సాగు జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా కట్టారు. దీనికోసం 620 ఎకరాల విస్తీర్ణంలో నారుమళ్ళను వేయవలసి ఉండగా, ఇంతవరకు 310 ఎకరాలకు విస్తీర్ణంలో నారుమళ్ళను వేసే కార్యక్రమం వేసే కార్యక్రమం పూర్తయిందని వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. అధిక శాతం రైతులు పంజాబ్ రకమైన.పి.ఆర్. 126,ఎంటియు 1121 సాగు చేస్తున్నారన్నారు. ఇక గత సీజన్ కు చెందిన ధాన్యం సేకరణ విషయానికొస్తే 31 వేల టన్నుల ధాన్యం దిగుబడిని అంచనా వేయగా, రైతు సేవా కేంద్రాల ద్వారా 21 వేల టన్నుల వరకు ధాన్యం సేకరణ జరిగిందన్నారు. కొంత భాగం ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారన్నారు. ఇంకను గత సీజన్ కు చెందిన 200 టన్నుల వరకు ధాన్యం సేకరణ పూర్తి కావలసి ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున ధాన్యం రక్షణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. వారి అవసరాలకు టార్పల్లిన్లను సిద్ధం చేశామన్నారు. మండలంలోని కొన్ని ప్రాంతాలలో వరి ఊడ్పులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఇంతవరకు 54 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు వేసే కార్యక్రమం పూర్తయిందని,ఈనెలాఖరుకి ఆకార్యక్రమం ముమ్మరమయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులకు సాగు విషయమై ఏమైనా సందేహాలు వస్తే తనను సంప్రదించాలని కోరారు. పంట నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గుంపుల వెంకటేశ్వరరావు



ఏలూరు,మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం ఎంపిపిఎస్ నందు ఎస్‌జిటిగా పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయ నాయకుడు గుంపుల వెంకటేశ్వరరావును రాష్ట్ర కార్యదర్శిగా,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినేని చందన రావు ఆదేశానుసారం రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు జీ.జే.ఎ.స్టీవెన్ నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. గుంపులవెంకటేశ్వరరావు గతంలో ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా బిటిఎ అధ్యక్షునిగా7 సంవత్సరాల పని చేసి ఉన్నారు, రాష్ట్ర, జిల్లా రిసోర్స్ పర్సన్ గా పనిచేసే ఉన్నారు, అదేవిధంగా సామాజిక సేవ రంగంలో నిడదవోలు రోటి క్లబ్ అధ్యక్షునిగా,కార్యదర్శిగా కూడా పని చేసి ఉన్నారు.ఆయన సేవలను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు కూడా ఈయన పొంది ఉన్నారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల,చిత్తశుద్ధితో వ్యవహరించే వ్యక్తిగా ఈయనకి పేరు ఉంది. ఈయన నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాటిశెట్టి శ్రీనివాస్,తమ్మినేని చందన రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష జి. జె.ఏ.స్టీవెన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జె. ప్రభువారం ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుకాటి వెంకటరమణ,తోట ప్రసాద్, మొదలవారు హర్షం వెలిబుచ్చారు. గుంపుల వెంకటేశ్వరరావు

## నేడు పూళ్ళ పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**భీమడోలు,మేజర్ న్యూస్:** పూళ్ళ 33/11కె.వి. సామర్ల్యపు విద్యుత్ ఉప కేంద్రంలో ఈనెల 20వ తేదీన చేపట్టనున్న మరమ్మతులు కారణంగా కొన్ని ప్రాంతాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ట్రాన్స్ కో ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ తెలిపారు. దీనిలో భాగంగా 11కెవి. సామర్లపు లైన్లు గల దుద్దేపూడి,పూళ్ళ, కురెళ్ళగూడెం, ఎంఎం పురం,పారిశ్రామిక ఫీడర్ ప్రాంతాలలో మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. ఈ కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు దుద్దేపూడి, అన్నే వారి గూడెం, కురెళ్ళగూడెం, కోడూరుపాడు, ఎం.ఎం. పురం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయాలు ఏర్పడతాయన్నారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### గోదావరి వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎంపికకు నోటిఫికేషన్

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,డిసెంబర్ 19, 2024** భారీ నీటిపారుదల వ్యవస్థ కింద గోదావరి వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపికకు డిసెంబర్ 21న ఎన్నికల ను నిర్వహిం చేందుకు గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఇప్పటికే సాగు నీటి సంఘాలకు, నీటి పంపిణీ సంఘాలకు ఎన్నికలను నిర్వహించి పూర్తి చేయడం జరిగిందన్నారు.గోదావరి వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీకి సంబంధించి ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష పదవుల ఎంపికకు డిసెంబర్ 21న భీమవరం జిల్లా కలెక్టరేట్ ఎక్స్ట్రార్డినరీ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పశ్చిమగోదావరి జిల్లా నుండి – 14 డిసిలు, తూర్పుగోదావరి జిల్లా నుండి – 2 డిసిలు, ఏలూరు జిల్లా నుండి – 4 డిసిలు మొత్తం 20 నీటి పంపిణీ సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులతో డెల్టా ప్రాజెక్ట్ కమిటీకి ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష పదవులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భూ సమస్యలపై దృష్టి సారించాలి

**– వీలైనంత వరకు తక్షణ పరిష్కారానికి దృష్టి సారించాలి**

**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి మండలం పాందువ్వ గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచివచ్చిన వినతులను కలెక్టర్ పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోటిపల్లి వెంకట నారాయణ దరఖాస్తు అందజేస్తూ నాకు 50 సెంట్లు భూమి వాస్తవంగా ఉండాలని ప్రస్తుతం 44 సెంట్లు మాత్రమే లెక్కలోకి వస్తుందని నాకు సంబంధించిన ఆరు సెంట్లు భూమి బొడ్డుపల్లి చెన్నయ్యకు కలిసిందని, తగిన న్యాయం చేయాలని కోరారు.

వేగ్నేశన లక్ష్మీ కుమారి,గండు లక్ష్మీ శారద, ఎస్. సుబ్బలక్ష్మి, కునాదరాజు రామకృష్ణరాజు,మాదాసు వెంకన్న తదితరులు అర్జీలను సమర్పిస్తూ మ్యూటేషన్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, దీనిలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. వచ్చిన వినతుల్లో అవకాశం ఉన్నవాటిని తక్షణ పరిష్కారానికి ఆదేశించినట్లు




తెలిపారు. ఈ సదస్సులో భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ కె.నాగార్జున,ఎంపీడీవో ఎస్.రవీంద్ర,సెక్రటరీ బాడీ లక్ష్మి,ఎం పీటీసీ సాగిరాజు సుజాత, మండల సర్వేయర్ జిఎం ఎస్ రత్నవల్లి,గ్రామ సర్వేయర్ కె.ఝాన్సీ రాణి,వ్యవసాయ అధికారి బి.సంధ్య, ఇతర మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బకాయిలు చెల్లించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక స్ఫూర్తి భవనం నందు ఏఐటీయూసీ కార్యాలయంలో యలగాడ దుర్గారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్మికులకు సంబంధించి జనరల్ ఇంక్రిమెంట్లు,స్పెషల్ ఇంక్రిమెంట్లు, మెడికల్ లీవ్ బిల్లుల బకాయిలు,పదవీ విరమణ పొందిన వారికి రావలసిన లీవ్ ఎన్ కాష్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఔట్సోర్సింగ్ కార్మికులకు బకాయి ఉన్న ఫిబ్రవరి నెల హెల్త్ అలవెన్స్, చెల్లించాలన్నారు.మున్సిపల్ కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యలగాడ శివకుమార్, బంగారు రాజు,కెంగం దుర్గారావు, కరపాటి నాగరాజు, కాకాని సుబ్బారావు, అల్లం పెద్దిరాజు, ఎం ప్రసాద్,అంతరాజు ఉమా,పేడారి వంశీ, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు
## : ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు స్థానిక సి హెచ్‌సి గవర్నమెంట్ హాస్పిటల్ నందు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్, సభ్యులను అభినంధించి శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్,మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు పేదలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వం లక్ష్యమని అందుకే ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి వైద్యానికి 24 గంటలు సేవలు అందిస్తున్నారు అని అన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ వారు,హాస్పిటల్ యాజమాన్యం వారు సంయమనం పాటిస్తు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీఏ ప.గో.జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా సత్యన్నారాయణ,రవికుమార్

**తణుకు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకులో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు తమ్మినాన చందనరావు ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి జె. ప్రభువరం వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర సహాధ్యక్షులు. జీ జె ఎ స్టీవెన్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులుగా పీ వీ వీ సత్యన్నారా యణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈయన చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా పని చేస్తున్నారు. ప్రధాన కార్యదర్శిగా సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల తెలుగు పాఠశాల సహాయకులు పీతలు రవికుమార్ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా తేలి సంజయ్ గాంధీ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకు), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొడ్డు రాంబాబు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాపులగడప) , కోశాధికారిగా పితాని హరిబాబు (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముడూరు),ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభువరం, స్టీవెన్ మాట్లాడుతూ బడి, బాధ్యత, భవిష్యత్తు నినాదం


పివివి సత్యనారాయణ


పీతల రవికుమార్

తో తమ సంఘం పని చేస్తుంది అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ బడులు పరిరక్షణ,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో ముందు వరుసలో ఉంటామన్నారు.సంఘం విస్తరణకు కృషి చేయాలని కోరారు. సభ్యత్వాలు పెంచి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

## ధాన్యం కల్లాల పరిశీలించిన అధికారులు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండలంలో వరి పంట కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఒకపక్క కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో రైతులు ఉన్నారు. తుఫాను ప్రభావం కారణంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయుటకు కుక్కునూరు మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు, కె.ఆర్.పురం, పి.జి.బుజ్జిబాబు,తహసీల్దార్ కె.రమేష్ బాబు ,మండల వ్యవసాయ అధికారి,ఆర్.బాలాజీ లతో కలిసి మండలం లోని కొన్ని ప్రాంతాలలో ఆరబోసిన ధాన్యం కల్లాలను పరిశీలించారు.ఈరోజు,రేపు తుఫాను ప్రభావంతో మండలంలో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఆరబెట్టిన ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్తగా ఎత్తైన, నీరు నిలవని ప్రదేశంలో ఉంచి టార్పలిన్ లతో కప్పుకోవాలని, పంట కోతలను ఈ రెండు రోజులు విరమించుకోవాలని రైతులకి సూచనలు ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలో 4 కేంద్రాలు శ్రీధర వేలేరు, తొండిపాక, చీరవల్లి మరియు కుక్కునూరు లలో ఏర్పాటు చేశాము అని, కనీస మద్దతు ధర కంటే ఎక్కువ వస్తే బయట అమ్ముకోవచ్చునని, ఒకవేళ రాని పక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని సూచించారు.

## బాల్య వివాహాల నిరోధం పై పోస్టర్ ప్రజెంటేషన్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 25 నుంచి ఈ నెల 23 వరకు నిర్వహిస్తున్న నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చేతన 3.0లో భాగంగా మూడవ వారం బాల్య వివాహాలను అరికట్టడం అనే అంశంపై పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.గిరిబాబు అధ్యక్షత వహించారు. విద్యార్థులు సంబంధిత అంశంపై పోస్టర్లను ప్రజెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త టీవీఎస్ పద్మావతి వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎస్.సుశ్యలత,డి. సుజాత గణిత శాస్త్ర అధ్యాపకులు కావ్యశ్రీ,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## దళిత పేటకు స్మశాన వాటిక కల్పించండి : తాసిల్దార్‌కు వినతి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని వైయస్ పాలెం పంచాయితీ బండారు వారి హరిజన పేటకు స్మశాన వాటిక కల్పించాలని గురువారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ రాజరాజేశ్వరికి వినతి పత్రం అందించారు. చాలా సంవత్సరాల నుండి స్మశాన వాటికకు స్థలం లేక మరణించిన వారిని పుంత పక్కనే సమాధి చేస్తున్నామని, గతంలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించిన ఎవరు స్పందించలేదని వారు తెలిపారు. స్మశాన వాటికకు స్థలం ఇచ్చేందుకు రైతు సిద్ధంగా ఉన్నారని,ప్రభుత్వం ఆ స్థలాన్ని కొనుగోలు చేసి అంది ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి బాబులు, పెనుమాల ముత్యాలరావు,బండారు పెద్దిరాజు,పెనుమాల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల షెడ్ల నిర్మాణాలలో వెనుకబడిన వారిపై చర్యలు

## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక




**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోకులం షెడ్ల నిర్మాణాల పురోగతి, అంగన్వాడీ పిల్లలకు ఆధార్ ఎన్రోల్మెంట్, మిస్సింగ్ హౌస్ డేటా ఎన్రోల్మెంట్, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఎన్.పి.సి.ఐ నమోదు అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో 900 పశువుల షెడ్ల నిర్మాణ లక్ష్యంగా రూ.18.40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు ఇప్పటివరకు కేవలం 50 షెడ్లను మాత్రమే పూర్తి చేయడంపై జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్ల నిర్మాణ పనులలో ప్రగతి సాధించని ఏపీవో, ఈసీ, టిఏ లపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. జిల్లా లో అత్యధికంగా పశువుల షెడ్లు మంజూరు పొందిన మండలాలు తాడేపల్లిగూడెం 64, తణుకు 57, పాలకొల్లు 53, నర్సాపురం 51, యలమంచిలి 50 ఉన్నాయన్నారు. అతి తక్కువగా మంజూరు పొందిన మండలాలు ఆకివీడు 36, పెనుగొండ 37, పెనుమంట్ర 41, ఆచంట 44,పెంటపాడు 44, ఇరగవరం 44 ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 462 పనులకు ఎర్త్ వర్క్ పూర్తి చేయబడినవని తెలిపారు. అతి తక్కువగా అత్తిలి 6,పోడూరు 15, ఇరగవరం 17, ఉంది 19, పెంటపాడు 19 పనులు ఎర్త్ వర్క్ పూర్తి చేయబడినవని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అలాగే బేస్ మెంట్ లెవెల్ పూర్తి చేయబడిన మొత్తం పనులు 256 వున్నాయని,రూఫ్ లెయిడ్ వరకు నమోదు చేయబడిన మొత్తం పనులు 31 ఉన్నాయన్నారు. ఆధార్ ప్రత్యేక క్యాంపులను వినియోగించుకొని అంగన్వాడి పిల్లల ఆధార్ నమోదును వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 25 వేలు నమోదు చేయాల్సి ఉండగా చాలా తక్కువ మొత్తంలో నమోదు కావడంపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడకంతో జరిగే నష్టాపై అవగాహన



ద్వారక తిరుమల, మేజర్ న్యూస్: స్వచ్ఛతాహి సేవా -2024 అమలుల్లో భాగంగా, స్థానిక గ్రామ పంచాయతీ నందు పారిశుధ్యం మెరుగు పరచుటలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనగా గ్లాసులు,ప్లేట్లు, క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు వంటివి ఉపయోగించటం వలన కలిగే నష్టాలు, అనర్థాలు గురించి వివరించి చెప్పడం జరిగింది. అవి భూమి లోపల ఎప్పటికీ కలవక పోవడం వల్ల పర్యావరణం కాలుష్యం రోజు రోజుకి పెరిగిపోతున్నది. వీటిని పశువులు తినడం వల్ల అవి భయంకరమైన కడుపులో నొప్పితో మరణిస్తున్నాయి. కనుక షాపుల యజమానులు, చిరు వ్యాపారస్తులు అందరూ కూడా 20 మిల్లీ మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులను వాడవద్దని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ద్వారకాతిరుమల క్షేత్రం ప్రముఖ పర్యాటక కేంద్రంలో ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. పాలిథిన్ కవర్స్ కు బదులుగా మందమైన సంచులు వాడమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ టి.శ్రీనివాస్,మహిళా పోలీసులు పి.లక్ష్మీ సుజన,మల్లీశ్వరి,నరేష్ ,తేజ పాల్గొన్నారు.

# పెనుగొండ లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తూ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర జాతీయ స్థాయిలలో అనేక బాధ్యతలు నిర్వహించి 2023 నుండి జాతీయ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన వివిధ విమర్శనా గ్రంథాలను, సాహిత్య వ్యాసాల సంపుటి, కవిత్వాన్ని రచించారన్నారు. లక్ష్మీనారాయణ రచించిన దీపిక అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటికి సాహితీ విమర్శ కేటగిరీలో జాతీయ సాహిత్య అకాడమీ అవార్డు రావడం అభ్యుదయ రచయితలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కించుకున్న లక్ష్మీనారాయణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు డేగా ప్రభాకర్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**భీమడోలుమేజర్ న్యూస్ :** మన్యం జిల్లా పాలకొండ మండలం నక్క పేట గ్రామానికి చెందిన గొర్లె రామకృష్ణ (50సం.లు) అను వ్యక్తి భీమడోలులో ఉంటున్న తన మనవరాలని చూడడానికి తన బావమరిది అయిన కింబూరి కృష్ణతో కలిసి అడవికొలను గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై ది ఈ నెల 10వ తేదీ భీమడోలు వస్తుండగా జాతీయ రహదారి 216 పై భీమడోలు కనకదుర్గమ్మ గుడి సమీపంలోకి వచ్చేసరికి వారు నడుపుతున్న మోటార్ సైకిల్‌ను వెనక నుండి టిఎన్ 32ఎవై 1100 నెంబర్ గల ఐషర్ లారీ గుద్దడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్టు వారిలో గొర్రె రామకృష్ణ ఏలూరు ఆంధ్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం చనిపోయినట్లుగా వచ్చిన డెత్ ఇంటిమేషన్ పై భీమడోలు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుండుగొలనులో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మరాజు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలంలోని గుండుగొలను హైస్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 40కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గురువారం సాయంత్రం ప్రారంభించారు. హైస్కూలు వద్ద అదేవిధంగా స్థానిక గృహాలకు విద్యుత్తు సరఫరా చేసే 15కేవి ట్రాన్స్ఫార్మర్ లోవోల్టేజ్ సమస్య తలెత్తడంతో సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే ధర్మరాజు ట్రాన్స్ఫార్మర్ ఉన్న ప్రాంతాన్ని సందర్శించి విద్యుత్ సమస్యపై అధ్యయనం చేసారు.

విద్యుత్ అధికారులకు ట్రాన్సఫర్మర్ ఏర్పాటుపై ఆదేశాలు జారీచేయడంతో 7లక్షల 60 వేల రూపాయల అంచనా వ్యయంతో 40కేవి ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసారు. ఈమేరకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే ధర్మరాజు కూటమి నాయకులు, విద్యుత్ అధికారులతో కలిసి ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించారు. లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించడంతో హైస్కూల్, పరిసర ప్రాంతాల ప్రజలు



ఎమ్మెల్యే ధర్మరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సి ఉప కులాల వర్గీకరణ అపండి

## – పి వి రావు మాలమహానాడు,రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కాకినాడ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు రాజీవ్ రంజన్ మిశ్ర ఎస్సి ఉప కులాల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ వచ్చిన సందర్భంగా పి వి రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా, వర్గీకరణ చేయటం వలన మాల, మాదిగలకు వాటిల్లే నష్టంపైన ఒక వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సి వర్గీకరణ చెల్లదు, ఎస్సి వర్గీకరణ చేసే అర్హత ఏ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో స్వర్గీయ డా బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి వలన అంటరానితరం అత్యాచారాలకు గురైన ఎస్సిలను విద్యా, ఉద్యోగం, ఉపాధి రంగాలలో సమూచిత స్థానం కల్పించే విషయం 1923 లో సాధించడం జరిగింది. ఎస్సిలకు ఈ రిజర్వేషన్ల విధానం ఆశించిన స్థాయిలో అమలు కానందున చాలా కొద్దీ అభివృద్ధి మాత్రమే సాధించడం జరిగింది, రాజకీయ పాలకుల నిర్లక్ష్యం వల్ల బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన విదంగా ఎస్సిలకు సమాజంలో సమూచి తస్థానం లభించలేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15 లు ప్రకారం సమానత్వం రానట్లే కాబట్టి 2001 పెరిగిన జనాభా ప్రకారం 15 శాతం వున్న రిజర్వేషన్ శాతాన్ని 25 శాతానికి పెంచి మాల, మాదిగల అభివృద్ధికి ఈ ప్రభుత్వాలు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండలం అధ్యక్షులు ఇంజెటి కుమార్ స్వామి,బుంగా జయరాజు,పీతాని పుష్పరాజ్, జల్లి శ్రీనివాసరావు, నాతి శ్రీనివాస్, పి నాగబాబు, వి జార్జ్ రాజు, జే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముతో నిండిన మురుగు కాలువ : రైతుల ఆవేదన



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మురుగ కాలువలు జమ్మూ ,తూడుతో పూడిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని మండలాల్లో మురుగా కాలువలకు తూడు తొలగించే ప్రక్రియ తూతూ మంత్రంగా చేపట్టారు, ప్రస్తుతము వరిధనం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు గల మురుగు కాలువ పూడిపోయిందని, ఆ ప్రాంత రైతాంగం తూడు తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలని కోరుతున్నారు,

## నేల బావిలో పడిన గేదె,దూడను సురక్షితంగా బయటకు తీసిన అగ్నిమాపక సిబ్బంది



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** నేల బావిలో పడి గేదె, దూడ నరకాయతన పడిన సంఘటన మండలంలోని రాపాకలో జరిగింది. చిట్టినిడి రమేష్ అనే వ్యక్తి చెందిన గేదె దాని 2నెలల దూడను బయట మేతకి వదలగా చాలకాలంగా నిరూపయోగంగా ఉన్న నేలబావిలో పడిపోయాయని రైతులు తెలిపారు. దీనిని గమనించిన కొందరు అగ్నిమాపక కేంద్రానికి తెలియజేసారు. దింతో అగ్నిమాపక సిబ్బంది 3గంటలు శ్రమించి జెసిబీ సహాయంతో రెండిటిని బయటకు తీసారు. బావులను, బోరుబావులు ఉపయోగం లో లేకపోతే వెంటనే పూడ్చివేయాలని అగ్నిమాపక సిబ్బంది రైతులకు సూచించారు.

# 12 సబ్ రిజిష్ట్రారు పరిధిలో మార్కెట్ విలువల పెంపు ప్రతిపాదనలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా రిజిస్ట్రారు కార్యాలయ పరిధిలో ఉన్న 12 సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలలో మార్కెట్ విలువల పెంపుదల ప్రతిపాదనలు సంబంధిత సబ్ రిజిస్ట్రారులు రూపొందించారని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు.

ఇందుకు సంబందించి గురువారం స్ధానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మార్కెట్ విలువల రివిజన్ కమిటీ చైర్మన్, జాయింటు కలక్టర్ పి.ధాత్రిరెడ్డి అధ్యక్ష తన జిల్లాలోని సబ్ రిజిస్ట్రారులు కన్వీనర్లుగా మార్కెట్ విలువలు సమా వేశం జరిగింది. సమావేశంలో ఏలూరు జిల్లా రిజిస్ట్రారు కె.శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం, ఏలూరు, నూజీవీడు,చింతలపూడి మున్సిపల్ కమీషనర్లు, సంబందిత ఆర్డిఓలు, భూసేకరణ అధికారులు, అర్బన్ డెవలప్మెంట్ అధికారులు పాల్గొని పలు అంశాలు చర్చించారు. కమిటీ సూచనలు మేరకు కమిటీ చైర్మన్, జాయింటు కలక్టర్ పి. ధాత్రిరెడ్డి మార్కెట్ విలువల ప్రతిపాదనలు ప్రాధమికంగా ఆమోదించారు. సదరు ప్రాధమిక ఆమోదం పొందిన ప్రతిపాదనలను %అస్త్రతీం.ఖజూ.ప్త్రశీజ.అఅ షవఎంట్వ%లో డిశంబరు 20వ తేదీన సబ్ రిజిస్ట్రారులు నమోదు చేస్తారు. అదే విధంగా సదరు విలువలను సబ్ రిజిస్ట్రారు, జిల్లా రిజిస్ట్రారు కార్యలయం నోటీసు బోర్డులో సైతం ప్రదర్శించబడతాయి.

ఈ మార్కెట్ విలువల పై ఎటువంటి అభ్యంతరాలున్నా సంబందిత సబ్ రిజిస్ట్రారు ను కానీ జిల్లా రిజిస్ట్రారును కానీ ఈ నెల 24 వ తేదీ లోపు అభ్యంతరాలను లిఖిత పూర్వకముగా తెలియజేయాలని జిల్లా రిజిస్ట్రారు కె.శ్రీనివాస రావు తెలిపారు. సదరు అభ్యంతరాలను పరిగణలోనికి తీసుకొని 27న కమిటీ తుది ప్రతిపాదనలను ఆమోదిస్తుందని జిల్లా రిజిస్ట్రారు, కె.శ్రీనివాస రావు తెలిపారు.

# నేరాలు జరగకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు అవసరం




**కైకలూరు,మేజర్న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్,రూరల్ ఇన్స్పెక్టర్లు, కే.కృష్ణ వి.రవికుమార్ నియోజకవర్గంలో ఉన్నటువంటి కైకలూరు టౌన్,రూరల్,కలిదిండి,మండవల్లి, ముదినేపల్లి, పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ లకు వారు పనిచేసే పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలలో ప్రజలకు సీసీ కెమెరాలు ఉపయోగాలను గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు సీసీ కెమెరాలు ఉంటే కలిగే లాభాలను గురించి వివరిస్తూ ఒక సీసీ కెమెరా ఒక ఏరియాలో ఉంది అంటే పది మంది పోలీస్ వారి నిఘా ఉన్నట్లే అని తెలిపారు. సీసీ కెమెరాల అమరిక మన ఇంటి వైపు కాకుండా వీధి వైపు కవరయ్యేలగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దాని వలన ఏదైనా కేసు దర్యాప్తులో చాలా ఉపయోగ కరమైనటూవంటి సమాచారాన్ని సీసీ కెమెరా అందిస్తుందని తెలిపారు.

ఈ కెమెరాల విలువ ప్రజల పోగొట్టుకునే వాటికంటే ఎంతో తక్కువ రేట్లో అందు బాటులో ఉంటున్నట్లు అటువంటి వాటిని అమర్చుకోవాలని, ఏదైనా నేరం జరిగిన తర్వాత బాధపడే కంటే నేరాలు జరగకు ండా కాపాడుకోవాలంటే సీసీ కెమెరాల పర్యవేక్షణ అవసరమని ప్రజలకు సీసీ కెమెరాలు ఉపయోగాలను గురించి తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ సీఐ కృష్ణ ,రూరల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, కైకలూరు టౌన్, రూరల్,కలిదిండి, మండవల్లి ముదినేపల్లి ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ ఈ టి ఈవెంట్లో స్వర్ణాంధ్ర విద్యార్థులకు ద్వితీయ స్థానం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల విద్యార్థులు బెంగళూరులో నిర్వహించిన ఐఈ టి ఈవెంట్లో ద్వితీయ స్థానం సంపాదించారు. సిఎస్సిఈ రెండవ సంవత్సరం చదువుతున్న ఎస్ భార్గ వి, ఇషిత, శ్రీరామ్ రెడ్డి, వివేక్ సాయి శ్రీకృష్ణ మూడు రాష్ట్రముల నుండి వచ్చిన40 మంది విద్యార్థులతో పోటీపడి ద్వితీయ స్థానాన్ని పొందారు. విద్యార్థులను గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ఐ టి హెచ్ ఓ డి ఆర్ వి వి ఎస్ ప్రసాద్ తదితరులు అభినందించారు.

# అన్ని వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు : మున్సిపల్ కమీషనర్




**నర్సాపురం,మేజర్ న్యూస్ :** వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ యం. అంజయ్య సిబ్బం దిని ఆదేశించారు. గురువారం తెల్లవారు జామున పట్టణంలో పలు వార్డులను ఆయన సందర్శించి ఆయా వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# గొలుసు దుకాణం నిర్వాహకుడి అరెస్టు




**భీమవరం,మేజర్ న్యూస్:** మధ్య నిషేధ,ఆబ్కారీ అధికారి ఆర్. ఎస్.కుమరేశ్వరణ్ ఆదేశాలు మేరకు అసిస్టేంట్ ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వ ర్యంలో భీమవరం ఇఎస్టిఎఫ్ వారు పాలకొల్లు మండలం వడ్ల వాణిపాలెం గ్రామంలో జరిపిన దాడులలో వాసంశెట్టి రామారావు అనే గొలుసు దుకాణం నిర్వాహకుడిని అరెస్టు చేశారు. అతని వద్దనుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ వ్యక్తిపై పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ దాడులలో ఎస్ఐ ఎల్. రమాదేవి,సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్ రాజు, వై.సీ. శ్రీనివాసరావు, శ్రీకాంత్, సందీప్, గణేష్ పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమపై రైతులకు అవగాహన



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం నడిపల్లి గ్రామం నందు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా పట్టు పరిశ్రమ శాఖ ఉపసంచాలకులు బి.వాణి హాజరై ఈ పరిశ్రమలకు సంబంధించిన పూర్తి వివరాలను రైతులకు తెలియజేశారు ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ అనుబంధ పంటలలో ఒకటైన మల్బరీ తోటలు పెంపకము చాలా లాభదాయకమైనది అని రైతులు ఈ పంట ద్వారా నికరమైన ఆదాయాన్ని చాలా తక్కువ రోజుల్లో పొందవచ్చునని దీనిని కుటుంబ సభ్యుల ద్వారానే సాగు చేసుకుని పట్టుని తీసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్ టి రైతులకు ఒక ఎకరంలో మల్బరీ మొక్కలు కొనుటకు 27వేల రూపాయలు బిసి,ఓసి రైతులకు 22,500వరకు లబ్ధి చేకూర్చుతుందని,పక్క రేరిగింగ్ గృహ నిర్మాణం టైప్-1 కు ఎస్సీ,ఎస్టి రైతులకు 4లక్షల 5వేలు రూపాయలు బిసి, ఓసి రైతులకు 3,37,500 రూపాయలు ఇస్తుందని రేరింగ్ పరికరములకు ఎస్సీ,ఎస్టి రైతులకు 67వేల రూపాయలు బీసీ,ఓసిరైతులకు 56,250 రూపాయలు ఇస్తుందని రసాయనాలు కొరకు ఎస్సీ,ఎస్టి రైతులకు 4,500 రూపాయలు బిసి,ఓసి రైతులకు 3,750 రూపాయల వరకు లబ్ధి చేకూరుతుందని అంతే కాకుండా పండించిన రైతులకు కిలో 50రూపాయలు చొప్పున పట్టు గుళ్ళు కొనుగోలు సమయంలో మార్కెట్ నందు ప్రభుత్వ ప్రోత్సాహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టు పరిశ్రమ ద్వారా ప్రస్తుతం మండలంలోనే వేగివాడ, కన్నాపురం దెందులూరు మండలంలో రామారావు గూడెంలలో రైతులు ప్రతి నెల మంచి ఆదాయాన్ని పొందుతున్నారని విజయరాయి పట్టు పరిశ్రమ శాఖ అధికారి రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మట్ట ఏడుకొండలు, మద్దాల ఆనందరావు మేక నారాయణరావు మద్దాల డేవిడ్ రాజు చిన్నల రాఘవేంద్రరావు పెనుమనూరి పుల్లయ్య పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యపై కేసు నమోదు చేసిన భీమడోలు పోలీసులు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు గ్రామం అరుంధతి కాలనీకి చెందిన నల్లబరికి లక్ష్మణరావు (40 సం) అనే వ్యక్తి కూలి పనులు చేసుకుని జీవిస్తున్నట్లు అతనికి వివాహమై ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నట్లు, సదరు లక్ష్మణరావు కు అతిగా మద్యం తాగే అలవాటు ఉన్నందున ఈరోజు కూడా అతిగా మద్యం తాగి ఇంటికి వచ్చినట్లు, మరల మందు తాగడానికి భార్య జ్యోతిని డబ్బులు అడగగా భార్య అతనిని మందలించినట్లు దానిపై మనస్తాపం చెందిన మృతుడు ఇంట్లోని ఫ్యాన్కు ఉరి వేసుకుని చనిపోయినట్లు మృతుని అన్నయ్య అయిన నల్లబరికి రాము ఇచ్చిన ఫిర్యాదు పై భీమడోలు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సబ్ రిజిస్ట్రార్‌ల పరిధిలో మార్కెట్ విలువ పెంపుదలకు ప్రతిపాదనలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని సర్వే నెంబర్లు వారీగా పరిశీలన చేసి హేతుబద్ధంగా మార్కెట్ విలువ పెంపుదలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వార్డులు, బ్లాకులు సర్వే నెంబర్లు వారీగా పరిశీలన చేసి హేతుబద్ధంగా మార్కెట్ విలువ పెంపుదలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. సర్వే నెంబర్లు వారీగా ఈసీ డేటా తీసుకొని నిర్ధారించాలన్నారు. కొత్తగా వచ్చిన డోర్ నెంబర్లు సేకరించాలని తెలిపారు. సరిహద్దు గ్రామాల మధ్య సర్వే నెంబర్లు వేరువేరుగా ఉన్నప్పుడు పరిశీలన చేసి ఒకే విధముగా విలువకు తీసుకురావాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయ, ఇతర నివాస స్థలాలకు వేరువేరు ప్రత్యేకంగా గుర్తించాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డీఐజీ ఎన్.మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఎల్.వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ ఎం.పార్వతి, జిల్లాలోని అందరూ సబ్ రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఆరోగ్య పరీక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** నిత్యం ప్రజా క్షేత్రంలో అలుపెరుగని ఉద్యోగ నిర్వహణ చేస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్య విషయంలో,సంక్షేమ విషయంలో పెద్దపీట వేస్తున్న ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ సంక్షేమ కార్యక్రమాలను పురస్కరించుకొని సిబ్బంది ఆరోగ్యం గురించి ఆక్టోఫిట్ హెల్త్ స్కోర్ ద్వారా సిబ్బంది ఆరోగ్యాన్ని గురించి వివిధ రకాల 17 పరీక్షలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ యూనిట్ హాస్పిటల్ నందు సిబ్బందికి వివిధ రకాలైనటువంటి పరీక్షలను గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా ఎస్పీ ఆదేశాలపై పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలలో సిబ్బందికి బాడీ కంజన్షన్ ఎనాలసిస్ ,మజిల్ ఫ్యాట్ అనాలసిస్,ఒబిసిటీ ఎనాలసిస్,సెగ్మెంటల్ బాడీ అనాలసిస్ ,బాడీ కంజంక్షన్ హిస్టరీ ,బాడీ ఫ్యాట్ వెయిట్ కంట్రోల్,బాసల్ మెటాబాలిక్ రేట్లు ,సబ్ కంటిన్యూస్ ఫ్యాట్,విస్సెరల్ ఫ్యాట్ ,బాడీ వాటర్ ,బోన్ మాస్ ,ప్రోటీన్,మెటబాలిక్ ఏజ్ ,ఆరం లెగ్స్ అండ్ ట్రంక్ ఫ్యాట్ ,ఆర్మ్స్ మజిల్ ,లెగ్స్ మరియు ట్రంక్ మజిల్స్,ఫేషియల్ బయో స్కాన్ రిపోర్ట్ లను నిర్వహించి రిపోర్టులను సిబ్బంది వాట్సాప్ నెంబర్ కు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్ఐ పవన్ కుమార్,పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల యూనిట్ హాస్పిటల్ హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర రావు,సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్లీల నృత్యాలను ప్రదర్శించిన 21 మంది అరెస్టు



**నిడమర్రు,మేజర్ న్యూస్ :** ఒక వ్యక్తి జన్మదిన వేడుకలలో హిజ్రాలతో అశ్లీల నృత్యాలను ప్రదర్శించిన 21 మంది ముద్దాయి లపై నిడమర్రు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి కోర్టు వారు ఎదుట హాజరపరిచిన నిడమర్రు పోలీస్ సిబ్బంది ఈ నెల 12న బావాయిపాలెం గ్రామ శివారున పాడుబడిన రైస్ మిల్లులో క్రొవ్విడి గ్రామానికి చెందిన వాకమూడి ఇంద్ర కుమార్ అనే వ్యక్తి జన్మదిన వేడుకలు సందర్భంగా, కేక్ కటింగ్,భోజనాలు ఏర్పాటు చేసుకొని, తదుపరి ఆ వ్యక్తి భీమవరం నకు చెందిన ఇద్దరు హిజ్రాలను తీసుకుని వచ్చి, ఆ హిజ్రాలు చేత అశ్లీల నృత్యాలు వేయించగా, రాబడిన పిర్యాధు పై నిడమర్రు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. కేసులో నిర్వహకుడు, అందులో పాల్గొన్న 21 మంది వ్యక్తులను, ఇద్దరు హిజ్రాలు మొత్తం 24 మందిని గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఎవరైనా అశ్లీల నృత్యాలును నిర్వహించినా, ప్రోత్సహించినా వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనబడును అని ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలు పాటించాలి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఒకరినొకరు తగ్గించుకుని సోదర భావంతో కలిసి జీవించడం ద్వారా క్రీస్తు బోధనలు పాటించిన వారమవుతామని, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. స్థానిక 49 డివిజన్ కబాడీ కాలనీలో ఎస్‌డిఏ చర్చ్ పాస్టర్ జాకబ్ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరికృష్ణ మాట్లాడుతూ క్రీస్తు బోధనలనుసరిస్తూ జీవిస్తే సమాజం శాంతి ,సామరస్యాలతో వర్ధిల్లుతుందని,ఆయన చూపిన ప్రేమ ఆయన కలిగి ఉన్న దయ గుణాలతో జీవించినప్పుడు ఆయా జీవితాలకు ప్రశాంతత ఉంటుందని, ఆయన బాటలో పయనించాలని అన్నారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు క్రీస్తు పుట్టుక నాటిక, చిన్నారుల డాన్సులతో క్రిస్మస్ పండుగ వాతావరణం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో సంఘనాయకులు నారపాం కిషోర్ కాపరులు జార్జి రాజు, ఐజాక్, రత్నరాజు, సంఘ పెద్దలు జొన్నకూటి రవి, ఆందాల యేసురత్నం, అగ్నిపర్తి రాజేష్,అశోక్, గాలింకి నాని,దున్న గిరిష్ దున్న ,దారా సునీత, అద్దేపల్లి నాగమణి , సిహెచ్ వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శించాలి : ఎఎస్పీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** వట్లూరులో ఉన్న కరుణాలయ ఆర్‌సిఎం చర్చ్ ప్రాంగణంలో రెవ ఫాదర్ అస్సీసీ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్. సూర్యచంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ పుట్టకతో దివ్యాంగులైనటువంటి బాలబాలికల సమస్మరణార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 15వ తేదీ ప్రపంచ దివ్యంగుల దినోత్సవం జరుపుకుంటున్నారని సమాజంలో దివ్యాంగుల పట్ల మానవత్వాన్ని ప్రదర్శిస్తూ వారిని ఆదరిస్తే వారిలో కూడా బుద్ధి కుశలతను పెంపొందించవచ్చునని అన్నారు. ప్రతి మనిషిలో భగవంతుడు ఏదో ఒక ప్రతిభను కల్పిస్తాడని ప్రతిభను వెలికి తీసేలాగా సాధన చేస్తే సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల సతీష్, ముళ్ళపూడి సాంబశివరావు, వట్లూరు సర్పంచ్ గుజ్జల రత్నకుమారి, ఆర్.సి.యం చర్చ్ ఫాదర్లు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమావేశాల ద్వారా భూ సమస్యల పరిష్కారం : ఆర్డీవో దాసి రాజు




**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని ఆర్డీవో దాసి రాజు అన్నారు. గురువారం మండలంలోని సార్వ పంచాయతీలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో రాజు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని భూమి సంబంధించిన సమస్యలను ఈ సదస్సుల ద్వారాపరిష్కారం చేసుకోవాలన్నారు. సరిహద్దు తగాదాలు, భూ మార్పిడి, వారసత్వం తదితర వాటికి ఈ సదస్సుల ద్వారా ప్రాధాన్యతనిచ్చి పరిష్కరి స్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న సదస్సులలో అనేక సమస్యలు రైతులు అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని, రెవెన్యూ యంత్రాంగమంతా ఈ సభలకు హాజరై పరిష్కారానికి వినతి పత్రాల స్వీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ రాజరాజేశ్వరి, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, కైలా సతీష్, విఆర్ఓ బాలాజీ, సర్వేయర్లు ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

## సామరస్యంగా సరిహద్దుల సమస్యలు పరిష్కరించుకోవాలి




**ఇరగవరం,మేజర్ న్యూస్ :** సరిహద్దుల్లో ఏవిధమైన ఘర్షణలకు పాల్పడకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని మండల తాహిసీల్దారు యమ్. సుందర్రాజు చెప్పారు. గురువారం మండలంలోని యర్రాయిచెర్వు, గోటేరు గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. రెవిన్యూ సంబంధిత సమస్యల పరిష్కరాలకు అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎర్రయిచెర్వులో పాసుబుక్, మరియు భూషంబంధిత సమస్యలపై 17ఫిర్యాదులు, గోటేరు గ్రామానికి చెందిన వివిధ సమస్యలపై 6ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు, డిప్యూటీ తహసీల్దార్ బీ. మాలతి, రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ వి. పోతురాజు, వి ఆర్ ఓ లు, విలేజ్ సర్వేయర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన యువజన సంఘం నేత చినమిల్లి చంద్రశేఖర్



**తాడేపల్లి /నరసాపురం,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని నరసాపురం మండల వైయస్సార్ పార్టీ యువజన విభాగంఅధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్ గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కూ టమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల మద్దతు కోల్పోయిందని, గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వాటినిఈ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జగన్ అన్నట్లు చందు తెలిపారు. నియోజకవర్గంలో యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించినట్లు, రాబోయే ఎన్నికలలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్ తెలిపారన్నారు. ప్రజా తీర్పును అందరూ గౌరవించాలని, ప్రజల సమస్యల కోసం రాష్ట్రవ్యాప్తంగా మన పార్టీ తరపున పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని, త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని జగన్ తెలిపినట్లు చందువివరించారు.

## ఉన్నతాధికారుల దృష్టికి వెబ్ ల్యాండ్ సమస్య



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** మండలంలో తొండిపాక గ్రామంలో కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీ భూమి–మీ హక్కు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలో రైతులు వారి భూమి హక్కు పేరు మార్పు సమస్యలు, విక్రయం మ్యూటేషన్, భూ విస్తీర్ణంలో తేడాలు తదితర అంశాలు రైతుల వినతి పత్రం రూపంలో ఈ రెవిన్యూ సదస్సు ముందు ఉంచారు. కానీ కుక్కునూరు మండలంలో గత 7 సంవత్సరాల నుండి వెబ్ ల్యాండ్ నిలిపి వెయ్యడం వాళ్ల ప్రస్తుతం కూడా ఎటువంటి చేర్పులు మార్పులు జరగవు అని తెలుసుకొని రైతులు నిరాశ చెందారు. స్థానిక తహసీల్దార్ కె.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మీ భూమి మీ హక్కు మీరైతుల రక్షణ సమస్యలు కోసం మీ వద్దకే మమ్మల్ని పంపిందని కానీ ఇక్కడ వెబ్ ల్యాండ్ సమస్య ఉంది అని అందుకు అనుగుణంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో వెబ్ ల్యాండ్ ఓపెన్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.బుజ్జి బాబు, వ్యవసాయ అధికారి బాలాజీ, మండల సర్వేయర్ మధుసుధన్ స్థానిక సర్పంచ్ గడ్డ రాజేశ్వరి,ఎంపీటీసీ వంక రమణ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్నబాబు, తాండ్ర రవి ప్రసాద్, నూకల వినోద్, కుక్కునూరు సీతారామయ్య, జనసేన గ్రామ కన్వీనర్ ఆవుల శ్రీను, టీడీపీ గ్రామ కన్వీనర్ షేక్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు

## కోడి మాంసపు వ్యర్థాల అక్రమ రవాణా పై కేసు నమోదు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండలం పల్లపూరు గ్రామానికి చెందిన భలే సాంబశివరావు (40 సం.లు) అను వ్యక్తి వారి గ్రామంలోనే చేపల చెరువు సాగు చేస్తున్నట్లు దానికి మేతగా ఎటువంటి అనుమతులు లేకుండా కోడి మాంసపు వ్యర్థాలను సుమారు 100 కేజీలను పూళ్ల గ్రామంలోని పలు చికెన్ షాపులు వద్ద నుండి సేకరించి అతని చేపల చెరువులకు మేతగా వేయడానికి అతని టివిఎస్ ఎక్సెల్ నెంబరు ఎపి 39 కె 6754 పై తీసుకెళ్తుండగా సమాచారం అందుకున్న భీమడోలు పోలీసులు మధ్యవర్తులను తీసుకొని అతనిని మోటార్ సైకిల్ తో సహా అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూజివీడు సబ్ కలెక్టర్‌గా స్మరణ రాజ్



నూజివీడు,మేజర్‌న్యూస్ : నూజివీడు సబ్ కలెక్టర్‌గా బచ్చు స్మరణ రాజ్ను ప్రభుత్వం నియమించింది. ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న మోవిడి వాణిని సీసీఎన్ఏ ఆఫీస్కి బదిలీ చేసింది. సబ్ కలెక్టర్గా నియమితులైన స్మరణ రాజ్ ది హైదరాబాద్లోని తార్నాక. ఐఐటీ మద్రాసులో కెమికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్గా విధుల్లో చేరే అవకాశాలు ఉన్నాయని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సుపరిపాలన వారోత్సవాలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్యఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం ఉదయం 'ప్రశాసన్ గావ్‌కి ఒరే' సుపరిపాలన పై కేంద్ర పరిపాలనా సంస్కరణలు,ప్రజాఫిర్యాదుల విభాగం అధ్వర్యంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ లతో వెబ్ కాస్టింగ్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూ ఢిల్లీ నుంచి కేంద్ర పరిపాలనా సంస్కరణలు,ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యదర్శి వి.శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి సంతా చౌహాన్‌లు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు జిల్లా కలెక్టర్‌లు పాల్గొన్నారు.

స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్ కె.వెట్రిసెల్వి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిబద్ధత కలిగిన పనితీరు చూపడం ముఖ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పౌరులకి మెరుగైన సుపరిపాలన అందించే క్రమంలో ప్రశాసన్ గావ్‌కి ఒరే' కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరు గు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజా సమస్యలు పరిష్కార వేదిక ప్రతి సోమవారం నిర్వహిస్తూ, జవాబుదారీతనం ఉండేలా సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకూ ప్రశాసన్ గావ్‌కి ఒరే క్యాంపెయిన్, గుడ్‌గవర్నెన్స్ వీక్ నిర్వహించాలని పేర్కొన్నారు.

## 2018 నుంచి 2022 వరకు ఏపీలో సైబర్ నేరాలపై 533 కేసులు

**– ఎంపీ మహేష్ ప్రశ్నకు మంత్రి జితిన్ ప్రసాద వెల్లడి**



**దిల్లీ /ఏలూరు, సూర్య బ్యూరో :** గత ఐదేళ్లలో సైబర్ మోసాలకు సంబంధించి అవగాహన పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిందని, సైబర్ మోసాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ శీతకాల సమావేశాల సంద ర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో "క్రైమ్ ఇన్ ఇండియా" సైబర్ మోసాలకు సంబంధించిన నేరాలపై డేటాను సేకరిస్తుందని,డేటా ప్రకారం 2018 నుంచి 2022 వరకు సైబర్ మోసాలపై ఏపీలో 533 కేసులు నమోదు కాగా, 255 ఛార్జ్ షీట్లు దాఖలు చేసినట్లు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 56 కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 'లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాయని, సైబర్ స్టాకింగ్, సైబర్ వేధింపుల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వ్యక్తులపై లు చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని మంత్రి బదులిచ్చారు. ఆన్‌లైన్ సైబర్ ఫిర్యాదులను నమోదు చేయడంలో సహాయం పొందడానికి టోల్ ఫ్రీ నంబర్ '1930' అందుబాటులో ఉందని, హెల్ప్ లైన్ నంబర్ గురించి అవగాహన కల్పించడానికి, సంక్షిప్త సందేశాలు, ట్విట్టర్, ఫేస్ బుక్ , ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు మంత్రి సమాధానం ఇచ్చారు.

## నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంకు ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్ న్యూస్ : సుశేణా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్య ంలో నాగార్జున కన్స్ట్రక్షన్ కం పెనీ, ఇతర ముఖ్య భాగస్వాముల సహకా రంతో తల్లిపాల బ్యాం కును భీమవరం ప్రభుత్వ ఆసు పత్రి నందు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి సంబం ధించి ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి సుశేణా హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధి స్టేట్ మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ లక్కర్సు, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూర్యనారాయణ అందజేశారు. తల్లులకు సమగ్ర లాక్టేషన్ మద్దతు అందించడానికి, శిశువులకు అత్యుత్తమ పోషణను నిర్ధారించడానికై ఏర్పాటు చేయబడిం దన్నారు. తల్లిపాలపై సలహా,పాల దానం, లాక్టేషన్ ప్రయోజ నాలపై అవగాహన కల్పించడానికి ప్రయోజనంగా ఉంటుందని సుశేణా హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధి స్టేట్ మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ లక్కర్సు తెలిపారు.

## కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత బోధిసత్వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ను ఎగతాళిగా, దేశ ప్రజలు అందరూ చూస్తుండగానే, అవమానించే విధంగా మాట్లడినందుకు గాను, ఏలూరు పాత బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మ దహనం, కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేస్తూ కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 1989 ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం షెడ్యూల్ కులాల వారిని అవమానించారు కాబట్టి వెంటనే అతనిపై సెక్షన్ త్రీ ఆర్,ఎస్,టి ప్రకారం ప్రభుత్వం కేసు నమోదు చేయాలని అంబేద్కర్ అనూయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ, సమతా సైనిక దళ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం,దాసి లీలా మోహన్,బేతాళ నాగరాజు,చొప్పలసా యిబాబా, ఎ.సర్వేశ్వరరావు,జి ప్రభాకర్, భూసి కృపారావు, దాసు బెన్హర్, దొరబాబు, జగదీష్, కర్ర ప్రసాదు, ఎ. నాగార్జున తదితరులు పాల్గొన్నారు.